www.prajanaava.in

Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 8 | వెల రూ.5.00

Published from: Karimnagar, Circulated to : Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar

హైదరాబాద్ | సంపుటి : 03 | సంచిక : 17 | ఆదివారం | 27 జూలై, 2025

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

పాఠక మహాశయులకు విజ్ఞప్తి

తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి! వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

☎ : 99484 33277 / 7288825681

■ సిరిసిల్ల గ్యాస్ ఏజెన్సీ రుద్రంగి మండలానికి.. ఇతర మండలాల ఏజెన్సీలు జిల్లా కేంద్రానికి..
■ ఒక్కో ఏజెన్సీకి 38 కనెక్షన్లు మంజూరు
■ జిల్లాకు 458 పాఠశాలలకు కనెక్షన్లు మంజూరు
■ ఇప్పటివరకు 280 గ్రౌండింగ్
■ వారంలో పూర్తిచేస్తామంటున్న విద్యాశాఖ అధికారులు



ఉన్నతాధికారుల ఆదేశాలకు విరుద్ధంగా కనెక్షన్లు ఇస్తున్న సిరిసిల్ల హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు

# గందరగోళం.. గ్యాస్ కనెక్షన్లు!

## 'మధ్యాహ్నం' వంటకు ఏజెన్సీల మంట

■ స్థానికేతర ఏజెన్సీలతో సరఫరాలో ఇబ్బందులు ■ కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు ■ ప్రొసీడింగ్ ఉత్తర్వులు లేకుండానే సిలిండర్ల పంపిణీ

**ప్రజానావ, సిరిసిల్ల:** ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో కట్టెల పొయ్యితో వంటచేసే వ్యవస్థకు ప్రభుత్వం చరమగీతం పాడింది. జిల్లావ్యాప్తంగా 458 ప్రభుత్వ పాఠశాలలకు గ్యాస్ సిలిండర్లను మంజూరు చేసింది. శనివారం వరకు 280 గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేయగా.. మరో వారం రోజుల్లో పూర్తిస్థాయిలో పంపిణీ చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. దీంతో ఇకనుంచి మధ్యాహ్న భోజన పథకంలో గ్యాస్ సిలిండర్లపైనే వంట చేయనున్నారు.

### 12 ఏజెన్సీలు.. 458 కనెక్షన్లు

జిల్లావ్యాప్తంగా సిరిసిల్ల, వేములవాడ పట్టణాలతో పాటు పలు మండలాల్లో 12 గ్యాస్ ఏజెన్సీలున్నాయి. ఒక్కో గ్యాస్ ఏజెన్సీకీ 38 గ్యాస్ కనెక్షన్ల చొప్పున కేటాయిస్తూ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఈ ఏజెన్సీ పరిధిలోని సమీప పాఠశాలలకు కాకుండా ఇతర మండలాలకు దూర ప్రాంతాల పాఠశాలలకు కనెక్షన్లను మంజూరు చేశారు. దీనివల్ల భవిష్యత్తులో గ్యాస్ పంపిణీలో సమస్యలు తలెత్తే అవకాశం ఉందంటూ విద్యాశాఖ అధికారులు సైతం పేర్కొంటున్నారు.

### ప్రాజెక్టు ఏజెన్సీకి సైతం కనెక్షన్లు

వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ అవసరాల నిమిత్తం ప్రత్యేకంగా ప్రాజెక్ట్ ఏజెన్సీని నడుపుతోంది. ఇది కేవలం ఆలయ అవసరాలకు మాత్రమే సరఫరా చేసుకుంటుంది. అయితే జిల్లా అధికారులు ఈ రాజన్న ఆలయ ఏజెన్సీకి సైతం 38 కనెక్షన్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కానీ వాటిని పంపిణీ చేసే బాధ్యతను ఆలయానికి చెందిన ఏజెన్సీ తిరస్కరించింది. దీనికి కారణం ఈ ఏజెన్సీకి ట్రాన్స్ పోర్టు వ్యవస్థ లేకపోవడం.. ఇది కేవలం ఆలయ అవసరాలకు చెందినది కావడం. ఈ 38 కనెక్షన్లను ఇతర ఏజెన్సీలకు కేటాయించాలంటూ ఆలయ అధికారులు కలెక్టర్‌కు విన్నవించారు.

### సిరిసిల్ల హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ రూటే సపరేటు!

రాజన్న ఆలయ ఏజెన్సీకి సంబంధించిన 38 కనెక్షన్లను వేములవాడ పట్టణంతో పాటు ఇతర గ్రామాలకు చేయాల్సి ఉంది. దీనిపై జిల్లా అధికారులు ఎలాంటి సవరణ ఉత్తర్వులు జారీ కాలేదు. అయినప్పటికీ సిరిసిల్లకు చెందిన హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా వేములవాడ పట్టణంలోని పాఠశాలలకు గ్యాస్ సిలిండర్లను శనివారం పంపిణీ చేశారు. కలెక్టర్ ఎలాంటి సవరణ ఉత్తర్వులు జారీ చేయకున్నప్పటికీ విద్యాశాఖాధికారులు మౌఖిక ఆదేశాలతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే సిరిసిల్ల హెచ్‌పీ ఏజెన్సీ నిర్వాహకులు వేములవాడలో పలు పాఠశాలలకు సిలిండర్లను పంపిణీ చేయడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయమై విద్యాశాఖ మధ్యాహ్న భోజన పథకం ఇన్‌చార్జి అధికారి సంపత్‌ను వివరణ కోరగా.. హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులకు తమనుంచి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని స్పష్టం చేశారు. వేములవాడలోని రాజన్న ఆలయ ఏజెన్సీకి కేటాయించిన కనెక్షన్లను హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు పంపిణీ చేయడంపై తమకు సమాచారం లేదని సమాధానమిచ్చారు.



# సిద్ధాంత రాజకీయలు లేవు.. స్విగ్గీ పాలిటిక్స్

## తెలంగాణ ఏర్పాటులో జైపాల్ రెడ్డిది కీలక భూమిక

### సిద్ధాంత రాజకీయాలకు కట్టుబడ్డ నేత జైపాల్

### జైపాల్ రెడ్డి డెమక్రసీ అవార్డు ప్రదానంలో సీఎం రేవంత్ రెడ్డి



**ప్రజానావ, హైదరాబాద్:**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో దివంగత నేత జైపాల్ రెడ్డి పాత్ర ఎన్నటికీ మరువలేనిదని, ఆయన సహకారం లేకుంటే పృత్రేక రాష్ట్రం వచ్చేది కాదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆయన సమయస్ఫూర్తి ఎంతో పనికొచ్చిం దన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జైపాల్ రె డ్డి ఎంతో చొరవ చూపారని సోనియా గాంధీ కూడా ఓసారి చెప్పారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. శనివారం హైదరాబాద్‌లో క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ, ఇక్ఫై నిర్వ హించిన ఎస్. జైపాల్ రెడ్డి స్మారక అవార్డు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ప్రముఖ ఆర్థిక నిపుణులు మోహన్ గురుస్వామికి జైపాల్ రెడ్డి డెమెక్రసీ తొలి అవార్డు అందజేశారు.

మిగతా 2 లో



04

## అత్యంత విశ్వసనీయ నేత నరేంద్ర మోదీ

### గ్లోబర్ లీడర్ సర్వేలో ప్రధాని టాప్

ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని మోదీ మరోసారి టాప్‌లో నిలిచారు. మార్నింగ్ కన్సల్ట్ సంస్థ గ్లోబల్ లీడర్ సర్వేలో మరోసారి తన ఆధిక్యాన్ని నిలుపుకున్నారు. సర్వేలో ప్రధాని మోదీకి అత్యధిక శాతం మంది మద్దతు ప్రకటించడంలో అప్రూవల్ రేటింగ్స్ ఏకంగా 75 శాతానికి చేరాయి. ఈ ఏడాది జులై 4 నుంచి 10 తేదీల మధ్య సర్వేను నిర్వహించారు.

## రేవంత్ కట్టుబానిసలుగా పోలీసులు

### వారు గడ్డి తింటున్నారా.. అన్నం తింటున్నారా?

■ మా ప్రభుత్వం రాగానే వారి లెక్కలు తేలుస్తాం
■ బీఆర్ఎస్వీ సభలో కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

03






02

## సృష్టి టెస్ట్‌ట్యూబ్ బేబీ సెంటర్ దగా

■ ఇతరుల వీర్యకణాలతో స్త్రీకి గర్భం
■ డీఎన్‌ఏ టెస్టుతో బట్టబయలైన మోసం, కేసు నమోదు

## సైనిక వ్యవస్థ మరింత పటిష్టం



04

• భవిష్యత్ ముప్పును ఎదుర్కొనేలా వ్యూహం
• దళాలతో కలిపి ప్రత్యేకంగా రుద్ర విభాగం
• సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడి

# పొంగుతున్న వాగులు, వంకలు

■ హుస్సేన్ సాగర్‌లో నాలుగు తూములు ఎత్తివేత
■ నిండుకుండలా లక్నవరం సరస్సు
■ కడెంలో పూర్తిస్థాయికి చేరిన నీటిమట్టం

02

హైదరాబాద్‌లో కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వాన కురుస్తోంది. ఈ వర్షంతోపాటు నగరంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చే వరదనీటితో హుస్సేన్ సాగర్ నిండుకుండలా మారింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువుల్లో జలకళ సంతరించు కుంది. వాగుల్లో క్రమంగా వరద ఉధృతి పెరుగుతుంది.



## బీసీ రిజర్వేషన్లపై చర్చకు సిద్ధమే

■ బీజేపీ ఎంపీ రఘునందన్

03

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

■ నలుగురు మావోయిస్టులు మృతి



02

